గురువారం 08 ఆగస్టు 2024

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/




విలేకరులు కావలెను

RNI NO T/TG/2024/1093

Cell : 7013794396

అతితక్కువ కాలంలో 65వేలకు పైగా రీడర్ల మనసు దోచుకున్న ఇయ్యాల్టి న్యూస్ లోకల్ 2 గ్లోబల్ ... ఈ పేపర్ డైలీ పత్రికలో పని చేయుటకు తెలంగాణ వ్యాప్తంగా విలేకరులు కావలెను. కనీస విద్యార్హత కలిగి జర్నలిజంపై ఆసక్తి, తెలుగులో టైప్ చేయగలవారై ఉండాలి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలతో పాటు అన్ని మండలాల వారిగా విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత.. ఆసక్తి ఉన్న వారు వెంటనే సంప్రదించండి.

OFFICE ADDRESS
RRR MEDIA, PATELNGAR, AMBARPET, HYD-500013
email id.ramannews9@gmail.com






ఉత్తమ్ కుమార్ రెడ్డి చైర్మన్ గా కేబినెట్ సబ్ కమిటీ ....సభ్యులుగా మంత్రులు తుమ్మల, జూపల్లి 2లో



ఫాల్తూగాడు ..ముఖంపై ఉమ్మేస్తూ మసాజ్... వీడియో 3లో



రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ విడుదల .. సెప్టెంబర్ 3న 12 స్థానాలకు ఎన్నికలు 3లో



వినేశ్... నువ్వు ఛాంపియన్లకే ఛాంపియన్!: అనర్హత వేటుపై ప్రధాని మోదీ 3లో

# బస్తీ, కాలనీ అనే తేడాలేకుండా...
# అద్దంలా రోడ్లు

## ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 7:** అంబర్ పేట నియోజకవర్గ వ్యాప్తంగా మెయిన్ రోడ్ల తో పాటు బస్తీ, కాలనీ అనే తేడా లేకుండా రోడ్లను అద్దం లా తీర్చిదిద్దుతున్నామని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ చెప్పారు. బుధవారం బాగ్అంబర్ పేట డివిజన్ సీఈ కాలనీలో రూ. 16 లక్షల అంచనా వ్యయంతో కొత్తగా వేయనున్న సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. .అనంతరం ఆయా బస్తీ వాసులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో జోరుగా అభివృద్ధి పనులు జరుగాయని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లో బీటీ, సీసీ, వీడీసీసీ రోడ్డు పనులను చేపడుతున్నట్లు చెప్పారు. కొన్ని కోట్లు ఖర్చుపెట్టి బస్తీలు, కాలనీల్లో రోడ్లను నిర్మిస్తున్నామని తెలిపారు. రోడ్లతో పాటు మంచినీరు, డ్రైనేజీ, వర్షపునీటి పైప్‌లైన్ పనులను కూడా ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఆయా



బస్తీలు, కాలనీల్లో నిర్మిస్తున్న రోడ్లను నాణ్యతతో ఏర్పాటు చేయాలని, ఈ విషయంలో బస్తీ, కాలనీ ప్రజలు కూడా రోడ్డు పనులను పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ ప్రెసిడెంట్ చంద్రమోహన్ తో పాటు స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# బీజేపీలో బీఆర్ఎస్ విలీనంపై
# ఫుల్ క్లారిటీ

## తెలంగాణ ఆత్మగౌరవం, గుర్తింపు కోసం పోరాడుతాం: కేటీఆర్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 7:** తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీపై రకరకాల వార్తలు వైరల్ అవుతున్నాయి. ఓవైపు.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వరుసగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న నేపథ్యంలో.. బీఆర్ఎస్ శాసన సభాపక్షాన్ని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేసుకునే దిశగా హస్తం పార్టీ నాయకత్వం పావులు కదుపుతోందని ఓవైపు వార్తలు వస్తుంటే.. మరోవైపు బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో కలిపేస్తారంటూ మరికొన్ని వార్తలు వైరల్ అవుతున్నాయి. ఈ వార్తలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ప్రచారంపై ఫుల్ క్లారిటీ ఇచ్చారు. క్లారిటీ ఇవ్వటమే కాదు.. తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్న వారికి తనదైన శైలిలో వార్నింగ్ కూడా ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీ పైన, విలీనం లాంటి ఎజెండా పూరిత దుష్ప్రచారం చేస్తున్న మీడియా సంస్థలు, వ్యక్తులు వెంటనే ప్రజలకి వివరణ ఇవ్వాలని.. లేదంటే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కేటీఆర్ హెచ్చరించారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా ఓ పోస్ట్ చేశారు. 24 ఏళ్లుగా ఇలాంటి అనేక కుట్రలు, కుతంత్రాలు, కుట్రదారులను ఎదుర్కొన్న పార్టీ తమదని చెప్పుకొచ్చారు. ఇవన్నీ దాటుకొని 24 ఏండ్ల పాటు నిబద్ధతతో, పట్టుదలతో అవిశ్రాంతంగా పోరాడి తెలంగాణ సాధించిన పార్టీ బీఆర్ఎస్ అని వివరించారు. సాధించుకున్న తెలంగాణను సగర్వంగా నిలబెట్టుకొని, అభివృద్ధిలో అగ్రపథాన నిలిపామని పేర్కొన్నారు. ఆత్మగౌరవం, అభివృద్ధిని పర్యాయపదాలుగా మార్చుకొని ఇతర రాష్ట్రాలకి ఆదర్శంగా ఉండేలా రాష్ట్రాన్ని తీర్చిదిద్దామని కేటీఆర్ వివరించారు. కోట్లాది గొంతుకలు, హృదయాలు తెలంగాణ ఆత్మగౌరవం, తెలంగాణ గుర్తింపు కోసం పోరాడుతున్నాయి కాబట్టే ఇది సాధ్యమైందన్నారు. ఎప్పటిలాగే బీఆర్ఎస్ పార్టీ.. తెలంగాణ ప్రజల కోసం నిలబడుతుందని.. పోరాడుతుందని కేటీఆర్ క్లారిటీ ఇచ్చారు. ఇప్పటికైనా అడ్డగోలు అసత్యాలను, దుష్ప్రచారాలను మానుకోవాలని హెచ్చరించారు. పడతాం, లేస్తాం, తెలంగాణ కోసమే పోరాడుతాం కానీ తలవంచమని.. ఎన్నటికైనా ఎప్పటికైనా.. అంటూ కేటీఆర్ ఫుల్ క్లారిటీ ఇచ్చారు.



# ‘స్వచ్ఛదనం-పచ్చదనం’లో భాగస్వాములు కావాలి

## కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 7:** ‘స్వచ్ఛదనం-పచ్చదనం’ కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం గోల్నాక డివిజన్ సంజయ్ గాంధీ నగర్, నింబోలిఅడ్డ, దుర్గా సింగ్ లైన్, ఎస్సీ హాస్టల్ లైన్, సుందర్ నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి రహదారులపై పేరుకు పోయిన వ్యర్థాలను శుభ్రం చేశారు. అనంతరం ‘స్వచ్ఛదనం-పచ్చదనం’ ర్యాలీలో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీఎంసీ మారుతి దివాకర్ , ఏఎంహెచ్ వో హేమలత, మెడికల్ ఆఫీసర్ మైమున్న, ఎస్ ఎస్ తిరుపతి నాయక్, వర్క్ ఇన్స్పెక్టర్ మనోహర్, మలేరియా విభాగం ఏఈ అంబిక తదితరులు పాల్గొన్నారు

# పెట్టుబడులే లక్ష్యంగా అమెరికాలో సీఎం రేవంత్ బృందం

## మరికొన్ని సంస్థలతో ఒప్పందాలు

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 7:** రాష్ట్రంలో పెట్టుబడులకు మరికొన్ని కంపెనీలు ముందుకొచ్చాయి. అమెరికా పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం పలువురు పారిశ్రామిక వేత్తలతో చర్చలు జరిపింది. తాజాగా ప్రపంచంలో పేరొందిన కార్నింగ్ ఇన్ కార్పొరేటేడ్ కంపెనీ తెలంగాణలో కొత్త ఆవిష్కరణల అభివృద్ధికి ముందుకు వచ్చింది. నైపుణ్యాలతో పాటు పరిశ్రమల్లో సాంకేతిక ఆవిష్కరణలను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. అమెరికా పర్యటనలో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు ఎమర్జింగ్ ఇన్నోవేషన్ గ్రూప్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రోనాడ్ వెర్క్మరన్ అధ్వర్యంలోని కార్నింగ్ ప్రతినిధుల బృందంతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో అధికారికంగా అవగాహన ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం అడ్వాన్స్ మాన్యుఫ్యాక్చరింగ్, కెమికల్ ఇంజనీరింగ్ విభాగాల్లో కార్నింగ్ కంపెనీ తెలంగాణ ప్రభుత్వానికి పరస్పర సహకారం అందిస్తుంది. ఫార్మాస్యూటికల్, కెమికల్ రంగాలలో అత్యాధునిక పరిశోధన, అభివృద్ధి



కేంద్రంగా తెలంగాణను తీర్చిదిద్దడంతో భాగస్వామ్యం పంచుకుంటుంది. తెలంగాణలో ఫార్మాస్యూటికల్ గ్లాస్ ట్యూబ్ తయారీ కేంద్రం నెలకొల్పటంపై కార్నింగ్ కంపెనీ ప్రతినిధులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రితో చర్చలు జరిపారు. 2025 నుంచి ఇందులో వాణిజ్య ఉత్పత్తి ప్రారంభమిస్తామని ప్రకటించారు.



### ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై

# హైకోర్టులో వాదనలు


## తీర్పు రిజర్వ్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 7:** ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింలపై హైకోర్టులో బుధవారం వాదనలు జరిగాయి. ఇరువైపుల వాదనలు పూర్తి కాగా తీర్పును హైకోర్టు రిజర్వు చేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలకు స్పీకర్‌ను ఆదేశించాలని బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించింది. తమ ఫిర్యాదును స్పీకర్ స్వీకరించలేదంటూ ప్రతిపక్ష ఎమ్మెల్యేలు కౌశిక్‌రెడ్డి, వివేకానంద్ కోర్టు తలుపు తట్టారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై మూడునెలల్లోపు స్పీకర్ అనర్హత వేటు వేయాల్సి ఉందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. స్పీకర్ నిర్ణయం తీసుకునేలా కోర్టులు ఆదేశించే అధికారం లేదని అడ్వకేట్ జనరల్ వాదించారు.

### పంద్రాగస్టు నాడు ...

# సీతారామ ప్రాజెక్ట్ ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 7:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెంలో గోదావరి నది మీద నిర్మించిన సీతారామ ప్రాజెక్టును ఆగస్ట్ 15న సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. బుధవారం మధ్యాహ్నం హైదరాబాద్ లోని జలసౌధలో రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఈ కార్యక్రమానికి సంబంధించిన వివరాలు వెల్లడించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతుల కలలు సాకారమయ్యే రోజు వచ్చిందన్న ఉత్తమ్.. గత జూన్ లో మొదటి పంపు హౌజ్ ట్రయల్ రన్ ను విజయవంతంగా నిర్వహించగా, ఆగస్ట్ 2న రెండవ పంపు హౌజ్ ట్రయల్ రన్ కూడా విజయవంతంగా నిర్వహించి గోదావరి జలాలను దిగువకు పారించామని తెలిపారు. ఈ ప్రాజెక్టు వలన కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లో సుమారు 9 లక్షల ఎకరాలకు సాగు నీరందనుందని, దశాబ్దాల తన కల సాకరమవుతోందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.



కాగా ఇందిరా సాగర్ మరియు రాజీవ్ సాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ లను ఒకే లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ గా విలీనం చేసి భద్రాద్రి సీతారామచంద్రస్వామి పేరు మీదుగా సీతారామా ఎత్తిపోతల పథకంగా పేరు మార్చింది గత ప్రభుత్వం.

### శ్రావణం ఎఫెక్ట్....

## రోజు రోజుకూ దిగొస్తున్న కోడి కూర



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 7:** శ్రావణ మాసం ఎఫెక్ట్ మళ్లీ చికెన్ ధరలపై పడింది. బుధవారం మరోసారి చికెన్ ధరలు మరింత పడిపోయాయి. మరోవైపు సీజన్ వ్యాధులు చికెన్ అమ్మకాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. గత నెల 27 వరకు కిలో స్కిన్ చికెన్ ధర రూ.180, స్కిన్ లెస్ చికెన్ రూ.200లుగా ఉంది. గత నెల 28న కిలో స్కిన్ చికెన్ రూ.165, స్కిన్ లెస్ చికెన్ ధర రూ.188కి పడిపోయింది. అంటే అప్పట్లో కిలో స్కిన్ చికెన్‌కు రూ.15 , స్కిన్లెస్ చికెన్‌కు రూ.12 ధర తగ్గింది. తాజాగా బుధవారం చికెన్ ధరలు మళ్లీ తగ్గాయి. మంగళవారం వరకు లైవ్ కోడి కిలో రూ.114 ఉండగా, స్కిన్ చికెన్ రూ.165, స్కిన్ లెస్ రూ.188గా ఉంది. అయితే, బుధవారం లైవ్ కోడి ధర రూ.107, స్కిన్ చికెన్ రూ.155, స్కిన్ లెస్ రూ.177 పడిపోయింది. ఆగస్టు 5న ప్రారంభమైన శ్రావణ మాసం సెప్టెంబర్ 3న వరకు కొనసాగుతోంది. ఈ మధ్య కాలంలో చికెన్ ధరలు మరింత తగ్గే అవకాశం ఉందని వ్యాపారులు చెబుతున్నారు. అయితే, వైరా మండల పరిధిలోని గ్రామాల్లో పేపర్ ప్రకటించిన ధర కంటే తక్కువ రేటుకు వ్యాపారులు చికెన్ విక్రయిస్తున్నారు. వైరా పట్టణంలో మాత్రం కిలో స్కిన్ చికెన్ రూ.180, స్కిన్ లెస్ చికెన్ రూ.200 చొప్పున పేపర్ ధర కంటే అధిక రేటుకు వ్యాపారులు విక్రయిస్తున్నారు. మధిర పట్టణంలో కిలో స్కిన్ చికెన్ రూ.160, స్కిన్ లెస్ చికెన్ రూ.180లకు విక్రయిస్తున్నారు.

### జీఎస్టీ కుంభకోణం కేసులో కీలక పరిణామం..

# అరెస్టులకు రంగం సిద్ధం..!



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 7:** జీఎస్టీ కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. 1000 కోట్ల వరకు కుంభకోణం జరిగిందని బావిస్తున్న ఈ కేసులో ఏ-5గా ఉన్న మాజీ సీఎం సోమేష్ కుమార్‌తో పాటు మరో నలుగురు అధికారులకు నోటీసులు ఇచ్చేందుకు రంగం సిద్ధమైంది. ఈ కుంభకోణంలో ఇప్పటికే కీలక విషయాలు వెలుగులోకి రాగా.. మరిన్ని వివరాలు రాబట్టేందుకు నిందితులను త్వరలోనే అరెస్ట్ చేయబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలోనే నిందితులకు త్వరలోనే నోటీసులు ఇచ్చి.. అదుపులోకి తీసుకునే ఛాన్స్ ఉంది. ఈ కేసులో ఏ-5గా భావిస్తున్న మాజీ సీఎస్ సోమేశ్ కుమార్‌కు నోటీసులు ఇచ్చేందుకు రంగం సిద్ధమైంది. సోమేశ్ కుమార్‌తో పాటు మరికొందరు అధికారులకు కూడా నోటీసులు ఇచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం అందుతోంది. కమర్షియల్ టాక్స్ డిపార్ట్‌మెంట్‌లో 1000 కోట్ల కుంభకోణం జరిగినట్లు ఫోరెన్సిక్ ఆడిట్‌లో వెల్లడైంది. మాజీ కమర్షియల్ ట్యాక్స్ కమిషనర్ శ్రీదేవి లేఖతో ఈ భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే.

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

గురువారం 08 ఆగస్టు 2024



## రాష్ట్రంలో నేడు భారీ వర్షాలు.. హెచ్చరించిన వాతావరణ విభాగం



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 7: తెలంగాణలో రాగల 24 గంటల పాటు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. బుధవారం నుంచి గురువారం వరకు పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని పేర్కొంది. గురువారం నుంచి శు క్రవారం వరకు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. రెండురోజులు ఉరుములు, మెరుపులు, గంటకు 30-40 నుంచి కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది.



## ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు.. ఆ బిల్లుకు ఆమోదం

ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, ఆగస్టు 7: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన బుధవారం జరిగిన కేబినెట్ భేటీలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. స్థానిక సంస్థలు, సహకార సంఘాల్లో ముగ్గురు పిల్లలుంటే పోటీకి అనర్హత నిబంధనను తొలగించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ మేరకు బిల్లుకు మంత్రివర్గం ఆమోదం తెలుపుతూ.. వచ్చే అసెంబ్లీ సమావేశంలో ఇద్దరు పిల్లలే ఉండాలన్న నిబంధనను తప్పిస్తూ బిల్లు పెట్టనుంది. ఎన్నికల్లో ఈ నిబంధనను తప్పిస్తామని కూటమి హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. గత ప్రభుత్వంలోని ఎక్సైజ్ అవతవకలపై కేబినెట్ భేటీలో చర్చ జరిగింది. 2014-19, 2019-24 ప్రభుత్వాల్లో ఎక్సైజ్ పాలసీలపై చర్చించారు. గత ప్రభుత్వం దోపిడీకే ఎక్సైజ్ పాలసీ రూపొందించినట్టు కేబినెట్ అభిప్రాయపడింది.ప్రస్తుత ఎక్సైజ్ పాలసీని తప్పించి.. కొత్త ఎక్సైజ్ పాలసీ రూపొందించేందుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎక్సైజ్ ప్రొక్యూర్మెంట్ పాలసీలో కూడా మార్పులు తేవాలని కేబినెట్ సూచించింది. మత్స్యకారులకు నష్టం చేకూర్చేలా గత ప్రభుత్వం ఇచ్చిన 217 జీవోను మంత్రివర్గం రద్దు చేసింది. మావోయిస్టులపై నిషేధం పొడిగిస్తూ కేబినెట్లో నిర్ణయం తీసుకున్నారు. నాటి సీఎం జగన్ బొమ్మ, పేరు ఉన్న సర్వే రాళ్లపై కేబినెట్లో చర్చించారు. సర్వే రాళ్లపై జగన్ బొమ్మ, పేరు తొలగించేందుకు మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. రీ-సర్వే ప్రక్రియను అబయెన్సులో పెట్టాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది.

## తెలంగాణ వాళ్లకు తీవ్ర అన్యాయం జరుగుతుంది: హరీష్ రావు



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 7: తెలంగాణ భవన్ లో హరీష్ రావు బుధవారం ప్రెస్ మీట్ నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం కొత్త విధానాలతో ఇక్కడ తెలంగాణ విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని., కనీస అవగాహన లేకుండా ఎంబీబీస్ సీట్ల కోసం ప్రభుత్వం జీవో తెచ్చింది. అసలు అధ్యయనం చేయకుండా తెచ్చిన ఈ జీవో వల్ల స్థానికులు స్థానికేతారులుగా మారుతారని., మేము తెచ్చిన జీవో తో విద్యార్థులకు న్యాయం జరిగిందని., మా హయాంలో 30 వరకు కొత్త మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేశామని ఆయన చెప్పుకొచ్చారు. 95 శాతం పైగా ఉద్యోగాలు తెలంగాణ వాళ్ళకే వచ్చే విదంగా మేము చేశామని., బి కేటగిరీలో కూడా తెలంగాణ వాళ్ళకే సీట్లు ఎక్కువగా ఇచ్చాము. కొత్తగా ఏర్పాటు చేసిన కాలేజీల్లో రిజర్వ్ కోటా లేకుండా చేశారు. వరుసగా నాలుగేళ్లు తెలంగాణలో చదవకుంటే నాన్ లోకల్ అని ప్రభుత్వం కొత్తగా జీవో తెచ్చింది. ఈ నాలుగేళ్ల నిబంధన తెలంగాణ వాళ్లకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. ఇంటర్ తో పాటు లాంగ్ టర్మ్ కోసం వేరే రాష్ట్రాలకు వెళతారు.., ఇలా వరుసగా నాలుగేళ్ళు చదవకుంటే నాన్ లోకల్ అని ప్రభుత్వం జీవో ఇచ్చిందని., మెడిసిన్ ప్రవేశాలకు సమగ్ర ప్రణాళిక ఈ ప్రభుత్వానికి లేదని., జీవో 33 సక్రమంగా లేదు.. దీనివల్ల తెలంగాణ విద్యార్థుల కు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయన వాపోయారు. తెలంగాణ విద్యార్థులకు అన్యాయం జరగకుండా ఉండేందుకు అఖిలపక్షం ఏర్పాటు చేయలని., మేము వచ్చి మీకు సలహాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని., ప్రభుత్వం వెంటనే హై లెవల్ కమిటీ వేసి ఈ స్థానికత పై చర్చించాలని ఆయన అన్నారు.

## ఉత్తమ్ కుమార్ రెడ్డి చైర్మన్ గా కేబినెట్ సబ్ కమిటీ

## సభ్యులుగా మంత్రులు తుమ్మల, జూపల్లి



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 7: .నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చైర్మన్ గా కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసింది ప్రభుత్వం. కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ, జల వనరులు, నది అభివృద్ధి %డ% గంగా పునరుజ్జీవన శాఖ, జాతీయ ఫ్రేమ్‌వర్క్‌ను స్వీకరించడం మంత్రిత్వ శాఖ ద్వారా నిర్వహణ కోసం జాతీయ ఫ్రేమ్‌వర్క్ పై పద్ధతులు/మార్గ దర్శకాలను అధ్యయనం చేయడానికి, అలాగే సిఫార్సు చేయడానికి ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలో తెలంగాణలోని రిజర్వాయర్ల నిల్వ సామర్థ్యపు పునరుద్ధరణ కోసం మంత్రులతో కమిటీ ఏర్పాటు చేయబడింది. ఈ కమిటీలో నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆహారం %డ% పౌర సరఫరాల మంత్రి) చైర్మన్ గా, తుమ్మల నాగేశ్వరరావు ( వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి, మరియు హ్యాండ్లూమ్స్ %డ% టెక్స్‌టైల్స్ మంత్రి) సభ్యుడుగా., జూపల్లి కృష్ణారావు (ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ మంత్రిబీ టూరిజం, కల్చర్ మరియు ఆర్కియాలజీ మంత్రి) సభ్యుడుగా ఎన్నికయ్యారు. అలాగే ప్రభుత్వ కార్యదర్శి, పై క్యాబినెట్ సబ్ కమిటీకి సభ్యుడు/కన్వీనర్ గా ఉంటారు. కాగా... ప్రభుత్వం ఈ క్యాబినెట్ సబ్ కమిటీని అధ్యయనం చేసి సిఫార్సులను సమర్పించాలి.

## పార్క్‌కు వచ్చే ప్రేమ జంటలే ఈ పోలీస్ టార్గెట్

### ఏకంగా బ్రోకర్‌ను పెట్టుకుని



ఇయ్యాల్టి న్యూస్, క్రైం, ఆగస్టు 7: అటు ఫ్రెండ్లీ పోలీసింగ్ విషయంలో కావొచ్చు.. ఇటు క్రైమ్స్‌కు అడ్డుకట్ట వేయడంలో కావొచ్చు. తెలంగాణ పోలీసులకు మంచి పేరు ఉంది. అయితే కొంతమంది కింది స్థాయి సిబ్బంది.. అనుచితంగా ప్రవర్తిస్తూ డిపార్ట్‌మెంట్ పరువు తీస్తున్నారు.తాజాగా.. హైదరాబాద్‌లో పార్క్‌కు వచ్చే ప్రేమ జంటలే లక్ష్యంగా ఓ హోంగార్డు.. వసూళ్లకు తెరలేపాడు. కేబీఆర్ పార్క్‌కు వచ్చే ప్రేమ జంటలు, యువతీ యువకులను టార్గెట్ చేసి వారిని బెదిరింపులకు పాల్పడుతున్నాడు. బాధితుల ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు.. అతడిపై అరోపణలను నిర్ధారించుకుని అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళితే.. కేబీఆర్ పార్కు పరిసరాల్లో, జీహెచ్ఎంసీ వాక్ వేలో వాకర్లు, పౌరుల సేఫ్టీ కోసం పోలీసు శాఖ ఆర్మ్ బలగాలతో ఇంటర్సెప్టార్ పెట్రోలింగ్ వాహనాలను తీసుకొచ్చింది.ఇందులో భాగంగా హెడ్ క్వా ర్టర్స్ నుంచి వచ్చే ఇంటర్సెప్టార్ పెట్రోలింగ్ వాహనాన్ని%ొ% హోంగార్డు ముద్దం శ్రీనివాస్ నడిపేవాడు. పార్క్ చుట్టూ పెట్రోలింగ్ చేసే క్రమంలో%ొ% వాక్ వేలో వచ్చే లవర్స్, యువతీ యువకులను టార్గెట్ చేసి బెదిరింపులకు పాల్పడుతున్నాడు. ఆ ప్రాంతంలోకి ప్రేమ జంటలు వస్తే సమాచారం కోసం.. ఓ బ్రోకర్‌ని కూడా పెట్టుకున్నాడు. ఇటీవల రోడ్డు నెంబర్-45లోని వాక్ వేలో ఓ జంట కూర్చోగా అక్కడకు వెళ్లిన శ్రీనివాస్.. బెదిరింపులకు దిగాడు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని.. స్టేషన్‌కు రావాలంటూ.. బెదిరించాడు. విడిచిపెట్టాలంటే రూ. 5 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. అతడు తన వద్ద డబ్బు లేదని చెప్పడంతో.. ఏటీఎంలో డ్రా చేసి ఇవ్వాలని యువకుడిని బలవంత పెట్టడంతో ఆ యువకుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో హోంగార్డు శ్రీనివాస్‌తో పాటు అతనికి సహకరించిన బ్రోకర్ యాదగిరిని బంజారాహిల్స్ పోలీసులు అరెస్ట్ చేశారు.

## చేనేత దినోత్సవం..

## సతీమణి కోసం స్వయంగా చీరలు కొన్న సీఎం చంద్రబాబు




ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, ఆగస్టు 7: చేనేత కార్మికులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. చేనేత వస్త్రాలను ప్రోత్సహించడం, క్విట్ ఇండియా మూవ్మెంట్ కూడా ఇదేరోజు జరిగిందన్నారు. చేనేత దినోత్సవం సందర్భంగా విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చి నేతన్నలు తమ ఉత్పత్తులతో స్టాల్స్ ఏర్పాటు చేయగా.. స్టాళ్లల్లో ఉత్పత్తులను పరిశీలించి వారితో మాట్లాడారు ముఖ్యమంత్రి చంద్రబాబు. ఆ స్టాళ్లలో సతీమణి భువనేశ్వరి కోసం చీరలను కొనుగోలు చేశారు. చీరల గురించి అడిగి తెలుసుకుని మరీ రెండు చీరలను కొనుగోలు చేశారు సీఎం చంద్రబాబు. వెంకటగిరి చీర, ఉప్పాడ జాందాని చీరలను సీఎం కొనుగోలు చేశారు. అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. చేనేత కార్మికులకు భరోసా ఇచ్చేందుకు ఈ కార్యక్రమానికి వచ్చానన్నారు. చేనేత కార్మికులు ఉన్న ప్రతీచోటా టీడీపీ గెలుస్తుందన్నారు.

## స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బొత్సను గెలిపించాలి



ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, ఆగస్టు 7: ఉమ్మడి విశాఖ జిల్లా ప్రజా ప్రతినిధులతో బుధవారం వైసీపీ అధినేత వైఎస్ జగన్ సమావేశమయ్యారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బొత్సను గెలిపించాలని ఆయన కోరారు. ఈ ఎన్నికల్లో గెలిచినవారు, పోటీచేసిన అభ్యర్థులు అందరూ కూడా బొత్స పేరును ఏకగ్రీవంగా నిలబెట్టారని జగన్ చెప్పుకొచ్చారు. బొత్స గెలుపుకు మీరంతా అండగా ఉండాలని నేతలను కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీకి తగిన సంఖ్యా బలం లేదని.. నైతికలు విలువలు పాటిస్తే గనుక టీడీపీ పోటీ పెట్టకూడదని ఆయన అన్నారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉండి ఉంటే.. విలువలు పాటిస్తూ పోటీకి పెట్టే వాళ్ళం కాదన్నారు. సంఖ్యాబలం లేదని తెలిసినా టీడీపీ పోటీకి దిగుతోందన్నారు. 380 పైచిలుకు ఓట్ల ఆధిక్యత ఉందని తెలిసినా టీడీపీకి పోటీకి దిగుతోందని.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో చంద్రబాబు తన నైజాన్ని చూపిస్తున్నాడని విమర్శించారు. చంద్రబాబు అధర్మ యుద్ధం చేసే ప్రయత్నం చేస్తున్నాడని విమర్శలు గుప్పించారు.

## తెలంగాణ వైద్య శాఖలో... డాక్టర్ల నియామకాల కోసం నోటిఫికేషన్




ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 7: రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు ఉస్మానియా, గాంధీ ఆసుపత్రి లలో ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ ల నియామకాల కాంట్రాక్ట్ ప్రాతిపాదిక పై తెలంగాణ వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలో మొత్తంగా 235 వివిధ స్థాయి డాక్టర్ల నియామకాల కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ లో భాగంగా ఉస్మానియా ఆసుపత్రిలో ప్రొఫెసర్ లు %-% 8, అసోసియేట్ ప్రొఫెసర్ లు %-% 23, అసిస్టెంట్ ప్రొఫెసర్లు %-% 111, సీనియర్ రెసిడెంట్ డాక్టర్లు %-% 33, మొత్తంగా 175 పోస్టులను భర్తీ చేయనున్నారు. ఇకమరోవైపు గాంధీ ఆసుపత్రిలో ప్రొఫెసర్లు %-% 3, అసిస్టెంట్ ప్రొఫెసర్లు %-% 29, సీనియర్ రెసిడెంట్ డాక్టర్లు %-% 29, ట్యూటర్లు %-% 4, మొత్తంగా 60 పోస్టులను భర్తీ చేయనున్నారు. ఉస్మానియా ఆసుపత్రి, గాంధీ ఆస్పత్రులలో మొత్తం. 235 పోస్టులకు రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది.

## అందుకే నేత వస్త్రాలను ధరిస్తున్నాను

## కీలక ప్రకటన చేసిన పవన్ కళ్యాణ్



ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, ఆగస్టు 7: చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కీలక ప్రకటన విడుదల చేశారు. చేనేతకు జీవం పోయాలని ఆయన సూచించారు. దేశంలో అతిపెద్ద అసంఘటిత ఆర్థిక కార్యకలాపాలు నిర్వహించే రంగాల్లో చేనేత ఒకటి అని.. చేనేత ఒక కళాత్మకమైన పరిశ్రమ అంటూ చెప్పుకొచ్చారు. ఏపీలో ఉప్పాడ, మంగళగిరి, చీరాల, పెడన, పొందూరు, ఎమ్మిగనూరు, వెంకటగిరి చేనేత వస్త్రాలకు ప్రతీకలు అంటూ ఆయన వ్యాఖ్యానించారు. చేనేత దినోత్సవం సందర్భంగా ఈ రంగంపై ఆధారపడ్డ ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో చేనేత వస్త్రాలు అనే మాట ప్రజల్లో ఒక భావోద్వేగాన్ని నింపాయన్నారు. అలాంటి చేనేత రంగానికి జీవం పోయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/ గురువారం 08 ఆగస్టు 2024



# రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ విడుదల .. సెప్టెంబర్ 3న 9రాష్ట్రాల్లో.. 12 స్థానాలకు ఎన్నికలు




ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, ఆగస్టు 7: రాజ్యసభలో ఖాళీ ఐన స్థానాలకు తాజాగా ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది కేంద్ర ఎన్నికల సంఘం. ఈ నేపథ్యంలో 9 రాష్ట్రాల్లో.. 12 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. అస్సాం, బీహార్, హర్యానా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్, త్రిపుర రాష్ట్రాల నుంచి 10 మంది సభ్యులు లోక్‌సభకు ఎన్నిక కావడంతో ఉప ఎన్నికలు అనివార్యం అయ్యాయి. తెలంగాణ, ఒడిశా నుంచి ఒక్కొక్కరు తమ సభ్యత్వానికి రాజీనామా చేయడంతో ఈ ఎన్నికలు జరగబోతున్నాయి. ఇకపోతే తెలంగాణ నుండి రాజ్యసభ సభ్యత్వానికి కే.కేశవరావు రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈ ఉప ఎన్నికలలో 12 రాజ్యసభ స్థానాల ఎన్నికకు ఈనెల 14న నోటిఫికేషన్ విడుదల కానుంది. ఇక నామినేషన్ల దాఖలుకు ఆగష్టు 21 చివరి తేదీ. ఇక మరోవైపు బీహార్, హర్యానా, రాజస్థాన్, తెలంగాణ, ఒడిశా రాష్ట్రాలకు నామినేషన్ల ఉపసంహరణకు ఈనెల 27 చివరి తేదీని ప్రకటించింది కేంద్ర ఎన్నికల సంఘం. ఇక సెప్టెంబర్ 3న ఉదయం 9గం.ల నుంచి సాయంత్రం 4గం.ల వరకు పోలింగ్ జరగనుంది. ఇక ఓటింగ్ ముగిసిన వెంటనే అదే రోజు సాయంత్రం 5 గం.ల నుంచి ఓట్ల లెక్కింపు జరగనుంది.

# షేక్ హసీనా పార్టీ నేతలు, హిందువులే టార్గెట్.. 29 మంది నేతల హత్య



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 7: స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాల్లో 30 శాతం రిజర్వేషన్లు కల్పించే అంశం బంగ్లాదేశ్‌లో తీవ్ర హింసకు దారి తీసింది. విద్యార్థి నిరసనగా ప్రారంభమైన ఈ ఉద్యమం, చివరకు షేక్ హసీనా తన ప్రధాని పదవికి రాజీనామా చేసి, దేశం వదిలి పారిపోయేలా చేసింది. ప్రస్తుతం ఆర్మీ నేతృత్వంలో అక్కడ తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడుతుందని ఆ దేశ ఆర్మీ చీఫ్ చెప్పారు. ఇదిలా ఉంటే షేక్ హసీనా రాజీనామా చేసినా ఇప్పటికీ ఆ దేశంలో హింస చెలరేగుతూనే ఉంది. ముఖ్యంగా మైనారిటీలైన హిందువులపై ముస్లింమూకలు దాడులకు తెగబడుతున్నాయి. హిందువుల ఇళ్లు, గుడులపై దాడి చేయడమే కాకుండా మహిళలపై అకృత్యాలకు తెగబడుతున్నట్లు తెలుస్తోంది.

ఇదిలా ఉంటే, ఒక్క హిందువులనే కాకుండా షేక్ హసీనాకు చెందిన అవామీ లీగ్ పార్టీ నేతల్ని టార్గెట్ చేస్తూ విధ్వంసానికి తెగబడుతున్నారు. అవామీ లీగ్ కార్యకర్తలు, నేతల ఇళ్లను చుట్టుముట్టి నిప్పుపెడుతున్నారు. అందులో ఉన్న వారిని హత్య చేస్తున్నారు. రాజధాని ఢాకాకు 100 కి.మీ దూరంలోని కోమిల్లా నగరంలో మాజీ కౌన్సిలర్ ఎండీ షా ఆలం ఇంటికి నిప్పుపెట్టారు. మంగళవారం ఎంపీ షఫీకుల్ ఇస్లాం షిముల్ ఇంటికి నిప్పుపెట్టడంతో నలుగురు మరణించారు. అవామీ లీగ్ పార్టీకి చెందిన 29 మంది నేతలు హత్య చేయబడ్డారు. ఢాకాలోని అవామీ లీగ్ ప్రధాన కార్యాలయానికి గుంపు నిప్పు పెట్టింది. బంగ్లాలోని హక్కుల సంఘాలు, దౌత్యవేత్తలు, హిందువులతో సహా మైనారిటీలపై జరుగుతున్న దాడులపై ఆందోళన వ్యక్తం చేశాయి. షేక్ హసీనాకు సన్నిహితంగా ఉండే కొందరు హిందువులకు చెందిన వ్యాపారాలు, ఇళ్లపై దాడి జరిగింది. సోమ, మంగళవారాల్లో కనీసం 97 చోట్ల మైనారిటీ ప్రజల ఇళ్లు, దుకాణాలపై దాడులు, ధ్వంసం, లూటీలు జరిగాయని హిందూ బౌద్ధ క్రైస్తవ ఐక్యత మండలి ప్రధాన కార్యదర్శి రాణా దాస్ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం కనీసం 10 హిందూ ఆలయాలపై దుండగులు దాడులు చేశారు.

# వినేశ్... నువ్వు ఛాంపియన్లకే ఛాంపియన్!

## అనర్హత వేటుపై ప్రధాని మోదీ





ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, ఆగస్టు 7: పారిస్ ఒలింపిక్స్ లో భారత రెజ్లర్ వినేశ్ ఫోగాట్‌పై చివరి నిమిషంలో అనర్హత వేటు పడిన విషయం తెలిసిందే. దీని పట్ల ప్రధాని నరేంద్ర మోదీ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించారు. ఆమెను ఓదార్చుతూ ఓ ట్వీట్ చేశారు. "వినేశ్, నువ్వు ఛాంపియన్లకే ఛాంపియన్! నీ ప్రతిభ దేశానికే గర్వకారణం. భారతీయులందరికీ నువ్వు ఓ మార్గదర్శి. ఈ రోజు నీకు తగిలిన ఎదురుదెబ్బ నన్ను ఎంతగానో బాధించింది. దీనిపై విచారం వ్యక్తం చేయడానికి నా దగ్గర మాటలు కూడా లేవు. కానీ, ఈ బాధ నుంచి బయటపడి నువ్వు మరింత బలంగా తిరిగి రాగలవని నేను నమ్ముతున్నాను. కఠినమైన సవాళ్లను ఎదిరించడం నీ నైజం. మేమంతా నీకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం" అని మోదీ ట్వీట్ చేశారు. కాగా, వినేశ్ 50 కేజీల విభాగంలో ఇవాళ రాత్రి ఫైనల్‌లో పోటీ పడాల్సి ఉంది. దీంతో ఆమె బరువును చూసిన నిర్వాహకులు ఆమె అదనపు బరువు పెరిగినట్లు గుర్తించారు. 100 గ్రాములు అదనంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో ఒలింపిక్ కమిటీ, రెజ్లింగ్ కమిటీ వినేశ్‌పై అనర్హత వేటు వేశాయి. దీంతో, ఫైనల్ లో ఆమె కచ్చితంగా పతకం సాధిస్తుందని ఆశతో ఎదురుచూస్తున్న భారత అభిమానులు చేదు వార్తను వినాల్సి వచ్చింది.

# నోబెల్ విజేత యూనస్ ఆధ్వర్యంలో కొత్త ప్రభుత్వం.. నేడు ప్రమాణస్వీకారం



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 7: బంగ్లాదేశ్‌లో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటుకు మార్గం సుగమం అయింది. నేడు గురువారం కొత్త ప్రభుత్వం ఏర్పాటు కాబోతుందని ఆర్మీ చీఫ్ జనరల్ వాకర్-ఉజ్-జమాన్ బుధవారం తెలిపారు. నోబెల్ విజేత ముహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం గురువారం ప్రమాణస్వీకారం చేయనుందని ఆర్మీ చీఫ్ జమాన్ పేర్కొన్నారు.ఆర్మీ చీఫ్ జమాన్ మీడియా మాట్లాడుతూ.. తాత్కాలిక ప్రభుత్వం గురువాకం రాత్రి 8 గంటలకు ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉందని తెలిపారు. సలహా మండలిలో 15 మంది సభ్యులు ఉండవచ్చని చెప్పారు. బంగ్లాదేశ్ అధ్యక్షుడు మహ్మద్ షహబుద్దీన్ మంగళవారం.. మాజీ ప్రధాని షేక్ హసీనాను తొలగించిన తర్వాత మధ్యంతర ప్రభుత్వానికి సారథ్యం వహించాలని యూనస్ (84)ను ఎంపిక చేశారు.

### యూనస్ బ్యాగ్రౌండ్ ఇదే..

యూనస్ 2012 నుంచి 2018 వరకు స్కాట్లాండ్‌లోని గ్లాస్గో కాలెడోనియన్ విశ్వవిద్యాలయానికి వైస్‌ఛాన్సలర్‌గా ఉన్నారు. అలాగే చిట్టగాంగ్ విశ్వవిద్యాలయంలో ఆర్థికశాస్త్ర ప్రొఫెసర్‌గా సేవలందించారు. అంతేకాకుండా బంగ్లాదేశ్‌లోని పేదల అభ్యున్నతి కోసం కృషిచేశారు. చిట్టగాంగ్‌లో 1940లో జన్మించిన ఆయన ఓ సామాజిక కార్యకర్త, బ్యాంకర్, ఆర్థిక వేత్త. మైక్రోఫైనాన్స్ బ్యాంక్ ద్వారా లక్షల మంది ప్రజలను పేదరికం నుంచి బయటపడేసిన ఘనత సాధించారు. ఈ నేపథ్యంలోనే ఆయనకు 2006లో నోబెల్ శాంతి బహుమతి అందుకున్నారు.

# బంగ్లాదేశ్‌లో హిందువుల్ని టార్గెట్ చేస్తున్నారు

## ఐక్యత అవసరం..: యోగి



ఇయ్యాల్టి న్యూస్, యూపీ, ఆగస్టు 7: బంగ్లాదేశ్‌లో హిందువులను సెలెక్టివ్‌గా టార్గెట్ చేస్తున్నారని ఉత్తర్ ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ బుధవారం ఆరోపించారు. సనాతన ధర్మానికి ఎదురయ్యే బెదిరింపులను ఎదుర్కోవడానికి ఐక్యత అవసరమని ఆయన బుధవారం అన్నారు. అయోధ్య పర్యటనలో ఆయన మాట్లాడుతూ.. అయోధ్య నిర్మాణం పెద్ద ప్రయాణంలో ప్రధాన మైలురాయి అని అన్నారు. గతంలో జరిగిన తప్పుల నుంచి పాఠాలు నేర్చుకుని సనాతన ధర్మ పరిరక్షణకు ఉమ్మడిగా కృషి చేయాలని ఆయన కోరారు. 500 ఏళ్ల పోరాటం తర్వాత రామ మందిర నిర్మాణం పూర్తైందని, ఇది ఒక పెద్ద సామాజిక లక్ష్యం దిశగా ఒక మైలురాయి అని ఆయన వ్యాఖ్యానించారు.శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర మొదటి అధ్యక్షుడు, స్వర్గీయ బ్రహ్మలిన్ పరమహంస రాంచరణ్ దాస్ 21వ వర్ధంతి సందర్భంగా యోగి ఆదిత్యనాత్ నివాళులు అర్పించారు. ఆయన గౌరవార్థం అయోధ్యంలో విగ్రహాన్ని ఆశిష్కరించారు. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర అధినేత నృత్య గోపాల్ దాస్ మహరాజ్‌ని సీఎం యోగి కలిశారు. ఈ కార్యక్రమంలో యూపీ మంత్రి మహంత్ సురేష్ దాస్, సూర్యప్రతాప్ షాహీతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఫాల్తూగాడు ..ముఖంపై ఉమ్మేస్తూ మసాజ్...వీడియో వైరల్ ...బార్బర్ పరార్..



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 7: తినే ఆహారంలో, కూల్‌డ్రింక్స్‌లో కొందరు పైశాచిక ఆనందం కోసం ఉమ్మేయడం చూశాం. ఇప్పుడు ఓ బార్బర్ తన కస్టమర్ ముఖానికి మసాజ్ చేస్తున్న సమయంలో ఉమ్మిని ఉపయోగించిన వీడియో వైరల్‌గా మారింది. ఉత్తర్ ప్రదేశ్ కనౌజ్‌కి చెందిన ఓ సెలూన్‌లో బార్బర్ కస్టమర్ ముఖానికి ఉమ్మిని రాసిన వీడియో వైరల్‌గా మారడంతో పోలీసులు చర్యలకు ఉపక్రమించారు. నిందితుడైన బార్బర్‌ని యూసుఫ్‌గా పోలీసులు గుర్తించారు. కళ్లు మూసుకుని ఉన్న కస్టమర్ ముఖానికి తన ఉమ్మిని రాసి మసాజ్ చేస్తున్న వీడియో కనిపించింది. కస్టమర్ కళ్లు మూసుకుని ఉన్న సమయంలో ముఖానికి క్రీమ్ రాసి, దానిని తడిపేందుకు తన ఉమ్మిని చేతిలోకి తీసుకుని కస్టమర్ ముఖానికి రాయడం వీడియోలో చూడవచ్చు. ఈ వీడియో దాదాపుగా 10 రోజులు కిందదని తేలింది. ఈ వీడియో వైరల్ కావడంతో విశ్వహిందూ పరిషత్(వీహెచ్‌పీ) కార్యకర్తలు నిందితుడు యూసుఫ్‌పై నిరసనకు దిగారు. అతడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటన అనంతరం యూరఫ్ పరారీలో ఉన్నాడు. ఎస్పీ అమిత్ కుమార్ మాట్లాడుతూ.. వీడియో వైరల్ కావడంతో పోలీసులు దానిని గమనించి కేసు నమోదు చేశామని, చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇలాంటి ఘటన వెలుగులోకి రావడం ఇదే తొలిసారి కాదు జూన్ నెలలో లక్నోలో ఓ సెలూన్‌లో ఉమ్మితో కస్టమర్ ముఖానికి మసాజ్ చేసిన వీడియో సీసీటీవలో రికార్డ్ అయింది. సంబంధిత బార్బర్‌ని పోలీసులు అరెస్ట్ చేశారు.

## 'ఛీ..ఛీ..కాకి నైనా కాకపోతి'..

# రోడ్డుపై మృతదేహం పడి ఉన్నా పట్టించుకోకుండా.. ?




ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 7: తోటి ప్రాణికి హాని కలిగితే మూగజీవాలు, పక్షులు గుంపులుగా చేరి సానుభూతి చూపించడం గమనిస్తూనే ఉంటాం. అవి మరణించినప్పుడు కళేబారాల వద్ద చక్కర్లు కొడుతూ కోలాహలం చేస్తుంటాయి. నోరు లేని మూగ జీవాలే సాటి ప్రాణుల పట్ల ఇంతటి దయార్ధ హృదయంతో ఉంటే.. జవసత్వాలు ఉన్న మనిషి మాత్రం జంతువుల కంటే హీనంగా ప్రవర్తించడం ప్రాణికోటికే అవమానకరం. ప్రమాదంలో గాయపడిన వారిని కాపాడటానికి బదులు, వారివద్ద విలువైన వస్తువులు చోరీ చేసి పారిపోయిన సంఘటనలకు సంబంధించిన వీడియోలు ఇప్పటికే పలు మార్లు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. తాజాగా అటువంటి ఘటన మరోమారు చోటు చేసుకుంది. రోడ్డు యాక్సిడెంట్‌లో ప్రాణాలు కోల్పోయిన డ్రైవర్‌ను, ప్రాణాలతో పోరాడుతున్న క్లీనర్‌ను పట్టింకుకోకుండా వీళ్లేం చేశారో మీరే చూడండి%ొా%ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో రోడ్డుపై ప్రమాదానికి గురైన పాల ట్యాంకర్‌ను స్థానికులు లూటీ చేశారు. ఏబీఈఎస్ ఇంజినీరింగ్ కళాశాల సమీపంలోని రహదారిపై పాల ట్యాంకర్‌ను వెనుక నుంచి ట్రక్కు ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఝూర?ండ్‌కు చెందిన ట్రక్కు డ్రైవర్ ప్రేమ్ సింగ్ (45) అనే వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. క్లీనర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఢిల్లీ నుంచి మేరఠ్ వెళ్తుండగా ఈ ఘటన జరిగింది. ప్రమాదంలో లారీ నుజ్జునుజ్జవగా.. పాల ట్యాంకర్ సైతం దెబ్బతినడంతో పాలు బయటకు వచ్చాయి.

# వరుడి చేయి పట్టుకొమ్మంటే పంతులు చేయి పట్టుకుంది




ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 7: మన దేశంలో పెళ్లిళ్లు సంప్రదాయ బద్ధంగా, మేళ తాళాలతో బంధుజనం సమక్షంలో ఎంతో వైభవంగా జరుగుతుంటాయి. ఇక హిందూ సాంప్రదాయాల ప్రకారం జరిగే వివాహ తంతులో కనీసం పదో రోజులపాటైన హడావిడి ఉంటుంది. పెళ్లి వేడుకలో పురోహితుడిది అత్యంత కీలకమైన పాత్ర. ఓ వైపు మంత్రాలు చదువుతూనే.. మరోవైపు వధువు, వరుడితో పెళ్లి తంతును చేయిస్తుంటారు. అయితే కొందరు పురోహితులు సందర్భానుసారంగా హాస్యం పండిస్తూ నవ్వులు పూయిస్తుంటారు. అలాంటి సంఘటనే తాజాగా ఓ పెళ్లి వేడుకలో జరిగాయి. ఈ పెళ్లిలో ఆచారాల గురించి సరిగా అవగాహన లేని వధూవరులకు పురోహితుడు మార్గనిర్దేశం చేస్తున్న క్రమంలో పెళ్లి కూతురు చేసిన పనికి అందరూ పొట్ట చెక్కలయ్యేలా నవ్వుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. అసలేం జరిగిందంటే. ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌లో పోస్టు చేసిన ఈ వీడియోలో.. వధువురులతోపాటు, పురోహితుడు నిలబడి ఉండటం కనిపిస్తుంది. వివాహ తంతులో భాగంగా పురోహితుడు అగ్నిగుండం చుట్టూ ఏడడుగులు వేయించడానికి వధువరులను సిద్ధం చేస్తూ ఉంటాడు. ఈ క్రమంలో ఇద్దరికీ కొంగు ముడులు వేసి ఒకరి చేయి ఒకరు పట్టుకోవాలని వధూవరులకు సూచించడం వీడియోలో కనిపిస్తుంది. అయితే సంతులుగారు చేయి పట్టుకోమని వధువు చెబుతాడు. అయితే ఎవరి చేయి పట్టుకోవాలో పంతులు చెప్పకపోవడంతో కన్‌ఫ్యూజ్ అయిన పెళ్లికూతురు.. వరుడి చేతికి బదులుగా లటుక్కున్న పంతులు చేయి పట్టుకుంటుంది.దీంతో పురోహితుడు నవ్వుతూ.. 'అమ్మా.. పట్టుకోవాల్సింది నా చేయి కాదు, వరుడి చేయి' అని చెప్పడంతో వధువు సిగ్గులొలకబోస్తూ వరుడి చేయి అందుకుంటుంది. దీంతో అక్కడున్న అందరూ పగలబడి నవ్వుతారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో లక్షల్లో వ్యూస్, లైకులు, కామెంట్లు రావడంతో వైరల్‌గా మారింది.

# రెజ్లర్ వినేశ్ ఫొగాట్‌పై అనర్హత వేటు.. లోక్‌సభలో ప్రకటన చేసిన కేంద్రం



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, ఆగస్టు 7: పారిస్ ఒలింపిక్స్‌లో రెజ్లింగ్ ఫైనల్‌కు చేరిన వినేశ్ ఫొగాట్ పతకం ఆశలు గల్లంతయ్యాయి. అధిక బరువు కారణంగా ఆమెపై అనర్హత వేటు పడిన విషయం తెలిసిందే. నంబర్ వన్ రెజ్లర్ సుసాకిపై విజయం సాధించి ఫైనల్‌కు చేరిన ఫొగాట్‌పై అనర్హత వేటు పడటం సర్వత్రా షాక్‌కు గురి చేసింది. ఈ నేపథ్యంలో వినేశ్ అనర్హతపై లోక్‌సభలో కేంద్రం ప్రకటన చేసింది. వినేశ్ ఫొగాట్ అనర్హత అంశంపై పార్లమెంట్‌లో చర్చకు విపక్ష ఇండియా కూటమి పార్టీల ఎంపీలు పట్టుబడ్డాయి. ఈ నేపథ్యంలో ఫొగాట్ అనర్హతపై కేంద్ర క్రీడల శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ బుధవారవ మధ్యాహ్నం లోక్‌సభలో ప్రకటన చేశారు. 100 గ్రాముల అదనపు బరువు కారణంగా వినేశ్ అనర్హతకు గురైనట్లు తెలిపారు. ఈ వ్యవహారంపై యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ వద్ద భారత ఒలింపిక్ సంఘం తీవ్ర నిరసన వ్యక్తం చేసినట్లు వెల్లడించారు.'ఈ రోజు వినేశ్ ఫొగాట్ బరువు 50 కిలోల 100 గ్రాములు ఉన్నట్లు గుర్తించారు. దీంతో రెజ్లర్ అనర్హతకు గురయ్యారు. ఈ వ్యవహారంపై అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ వద్ద భారత ఒలింపిక్ సంఘం తీవ్ర నిరసన తెలియజేసింది. ఐవోఏ అధ్యక్షురాలు పీటీ ఉష ప్రస్తుతం పారిస్‌లోనే ఉన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఐవోఏ అధ్యక్షురాలితో మాట్లాడారు. ఈ అంశంపై అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రధాని సూచించారు. వినేశ్ ఫొగాట్ సన్నద్ధత కోసం కేంద్రం అన్ని రకాల సాయాన్ని అందించింది' అని మాండవీయ లోక్‌సభలో వెల్లడించారు.

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

చూసి మురిసిపోవాలే


https://epaper.eyyaltynews.com/

04

గురువారం 08 ఆగస్టు 2024

## డార్లింగ్ మంచి మనసు...వయనాడ్ బాధితులకు ప్రభాస్ రూ.2 కోట్ల విరాళం





ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 7:వయనాడ్ విపత్తు బాధితుల సహాయార్థం కేరళ ముఖ్యమంత్రి సహాయ నిధికి రెబల్ స్టార్ ప్రభాస్ 2 కోట్ల రూపాయల విరాళం ప్రకటించారు. వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడి 360 మందికి పైగా ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. విపత్తు బాధితులకు అండగా నిలబడేందుకు సినీ పరిశ్రమలోని పలువురు స్టార్స్ విరాళాలు ఇస్తున్నారు.ఇప్పటికే పలువురు సెలబ్రిటీలు సాయం ప్రకటించారు. ఇప్పుడు ఈ జాబితాలో ప్రభాస్ కూడా చేరారు. ఇటీవల మోహన్ లాల్ రూ.3 కోట్లు ఇచ్చారు. మెగాస్టార్ చిరంజీవి, మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ తేజ్ రూ.కోటి విరాళాన్ని ప్రకటించారు. అల్లు అర్జున్ రూ.25 లక్షలను కేరళ సీఎం రిలీఫ్ ఫండ్‌కు విరాళంగా ఇచ్చారు. నయనతార, విఘ్నేశ్ దంపతులు రూ.20 లక్షలు, హీరో విక్రమ్? రూ.20 లక్షలు, హీరో సూర్య, జ్యోతిక, కార్తి సంయుక్తంగా రూ.50 లక్షలు అందించారు. నటులు మమ్ముట్టి, దుల్కర్ సల్మాన్ కలిసి రూ.35 లక్షలు, ఫహాద్ ఫాజిల్ రూ.25 లక్షలు ఇచ్చారు. హీరోయిన్ రష్మిక రూ.10 లక్షలు ఇచ్చారు.

## గోల్డెన్ గర్ల్‌గా మారిన నభా నటేష్.. సూపర్ హాట్ ఫోజులిచ్చిన బ్యూటీ

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 7:ఇస్మార్ట్ బ్యూటీగా పేరు తెచ్చుకున్న నభా నటేష్.. ఇప్పుడు గోల్డెన్ గర్ల్?గా మారింది. తన లేటెస్ట్ ఫోటోలతో మరోసారి కుర్రకారును ఆకట్టుకుంది.



## రవితేజ స్టైలిష్ వార్నింగ్.. మిస్టర్ బచ్చన్ ట్రైలర్ న్యూ లుక్

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 7: హీరో రవితేజ -హరీష్ శంకర్ కాంబోలో వస్తున్న చిత్రం 'మిస్టర్ బచ్చన్'. భాగ్య శ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. మిస్టర్ బచ్చన్ ట్రైలర్‌ను బుధవారం విడుదల చేశారు. రవితేజ స్టైలిష్ లుక్‌లో సిగరెట్ తాగుతూ వార్నింగ్ ఇస్తున్నట్టు ఉన్న స్టిల్ నెట్టింట వైరల్ అవుతోంది.

మిస్టర్ బచ్చన్ నుంచి ఇప్పటికే షేర్ చేసిన పోస్టర్లు, టీజర్ నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. ఈ నుంచి రవితేజ, భాగ్యశ్రీ బోర్సే కాంబోలో విడుదల చేసిన సితార్, రెప్పల్ డప్పుల్ సాంగ్స్ మ్యూజిక్ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తూ.. మంచి వ్యూస్ రాబడుతున్నాయి. సక్సెస్,ఫెయిల్యూర్ చుట్టాల్లాంటివి.. వస్తుంటాయ్.. పోతుంటాయ్.. యాటిట్యూడ్ ఇంటిపేరు లాంటిది.. అది పోయేదాకా మనతోనే ఉంటుందని టీజర్‌లో రవితేజ చెప్పన డైలాగ్స్ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి.ఈ చిత్రానికి మిక్కీ జే మేయర్ మ్యూజిక్ అందిస్తున్నాడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. పనోరమా స్టూడియోస్, టీ-సిరీస్ సమర్పిస్తున్న ఈ చిత్రానికి వివేక్ కూచిభొట్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నాడు. రవితేజ బిగ్‌బి అమితాబ్‌బచ్చన్‌కు వీరాభిమాని కగా.. కథానుగుణంగా బిగ్ బీ అభిమానిగా కనిపించనున్నట్టు ఇన్‌సైడ్ టాక్. ఈ చిత్రం ఆగస్టు 15న విడుదల కానుంది.




## టాలీవుడ్ లో కొత్త భామ.. మోక్ష క్యూట్ లుక్స్..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 7:బెంగాలికి చెందిన నటి మోక్ష ప్రస్తుతం టాలీవుడ్ లో ఛాన్సులు తెచ్చుకుంది. ఇటీవలే అలనాటి రామచంద్రుడు సినిమాతో అలరించింది. తాజాగా ఆమె లేటెస్ట్ పిక్స్ షేర్ చేసింది.





## బీచ్ లో 'ఎఫ్ 3' బ్యూటీ..ఇసుకలో ఎంజాయ్ చేస్తూ ఫోటోలకు పోజులు

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 7: తెలుగులో పలు సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్న ముద్దుగుమ్మ మెహ్రీన్. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ ఎప్పటికప్పుడు తన ఫోటోలు, వీడియోలతో నెటిజన్లను అలరిస్తున్నదిం

## వాట్.. ఆ సిరీస్‌కి సమంత అంత రెమ్యునరేషన్ తీసుకుందా? ఫస్ట్ సౌత్ హీరోయిన్‌గా రికార్డ్?

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 7:సమంత గత సంవత్సరం నుంచి సినిమాలకు గ్యాప్ ఇచ్చి తన హెల్త్ మీద ఫోకస్ చేసిన సంగతి తెలిసిందే. మళ్ళీ ఇప్పుడిప్పుడే వరుసగా సినిమాలు, సిరీస్ లు ఓకే చేస్తుంది. సమంత నటించిన సిటాడెల్ వెబ్ సిరీస్ అమెజాన్ ఓటీటీలో నవంబర్ 7 నుంచి స్ట్రీమింగ్ కాబోతుంది. ఈ సిరీస్ తో సమంత మళ్ళీ ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇప్పటికే ఈ సిరీస్ టీజర్ రిలీజవ్వగా ఇందులో సమంత యాక్షన్ సన్నివేశాలతో అదరగొట్టింది.అయితే ఈ సిరీస్ కి సమంత తీసుకున్న రెమ్యునరేషన్ ఇప్పుడు చర్చగా మారింది. సాధారణంగా బాలీవుడ్ లో హీరోయిన్స్ కి కూడా రెమ్యునరేషన్ ఎక్కువే ఇస్తారని తెలిసిందే. అయితే సమంత సిటాడెల్ సిరీస్ కి గాను ఏకంగా 10 కోట్ల రెమ్యునరేషన్ అందుకుందని బాలీవుడ్ సమాచారం. బాలీవుడ్ లో ఇంత రెమ్యునరేషన్ అందుకున్న ఫస్ట్ సౌత్ హీరోయిన్ కూడా సమంతనే అని అంటున్నారు. సాధారణంగా సమంత రెండు నుంచి మూడు కోట్ల రెమ్యునరేషన్ తీసుకుంటుంది. సౌత్ లో గరిష్టంగా నయనతార 5 నుంచి 8 కోట్ల వరకు రెమ్యునరేషన్ తీసుకుంటుంది. నయనతార జవాన్ సినిమాకు బాలీవుడ్ లో 8 నుంచి 10 కోట్ల మధ్య రెమ్యునరేషన్ తీసుకుందని సమాచారం. ఇప్పుడు సమంత సిటాడెల్ కు 10 కోట్లు తీసుకుంది. దీంతో నయనతార, సమంతలో ఎవరు ఎక్కువ తీసుకున్నారు అని చర్చగా మారింది. అలాగే వీరిద్దరిలో బాలీవుడ్ లో ఎక్కువ రెమ్యునరేషన్ తీసుకున్న ఫస్ట్ సౌత్ హీరోయిన్ ఎవరు అని కూడా ఫ్యాన్స్ లో చర్చ జరుగుతుంది.



## సోషల్ మీడియాను షేక్ చేస్తోన్న మెగా డాటర్.. నిహారిక లేటెస్ట్ పిక్స్ అదుర్స్ ..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 7:మెగా ఫ్యామిలీ నుంచి వచ్చిన ఏకైక హీరోయిన్ నిహారిక. షార్ట్ ఫిలిమ్స్ నుంచి హీరోయిన్ గా మారింది ఈ చిన్నది. ముద్దపప్పు ఆవకాయ్, నాన్న కూచి లాంటి షార్ట్ ఫిలిమ్స్ చేసి ప్రేక్షకులను మెప్పించింది నిహారిక .. తాజాగా ఈమె లేటెస్ట్ పిక్స్ అదుర్స్ అంటున్నారు నెటిజన్లు



PUBLISHED AND PRINTED BUY K.RAKESH. ON BEHALF OF RRR MEDIA ..Editor : **RR RATHNA**, Address.Patel Nagar Chowrastha, Amberpet, Hyderabad,Telangana - 500013.
**RNI NO. T/TG/2024/ 1093** ..Mobile No : 7013794396, 9949152838 ,Website : www.eyyaltynews.comEMAIL ..ramannews9@gmail.com.